

# వృశ్చిక రాశి ఫలితములు

**విశాఖ 4 వ పాదము (తొ)**
**అనురాధ 1,2,3,4 పాదములు (నా, నీ, నూ, నే)**
**జ్యేష్ఠ 1,2,3,4 పాదములు (నో, యా, యీ,యూ)**

**ఆదాయం-5 వ్యయం-5 రాజయోగం-3 అవమానం-3**

వృశ్చికరాశి వారికి ఈ సం॥ **గురువు** ఏప్రిల్ 21 వరకు మీనం(పంచమం) లోను తదుపరి సం॥ చివరి దాకా మేషం (షష్ఠం) లోను సంచరిస్తు వ్యతిరేకఫలితాలు. **శని** సం॥ అంతా కుంభం(చతుర్థం) లో సంచరిస్తు వ్యతిరేక ఫలితాలు. అక్టోబర్ 30 వరకు **రాహువు** మేషం(షష్ఠం)లో తదుపరి సం॥ చివరిదాకా మీనం (పంచమం) లో సంచరిసూ శుభఫలితాలు. అక్టోబర్ 30 వరకు **కేతువు** తుల (వ్యయం) లోను తదుపరి సం॥ ఆఖరు దాకా కన్య (లాభం)లో సంచరిస్తు శుభఫలితాలు. సం॥ప్రా॥ నుండి మే 10 దాకా **అష్టమ కుజుడు.**

ఈ సం॥ గోచారం పరిశీలింపగా ఈ రాశి స్త్రీ/పురుషులకు 4వ ఇంట శని, 6వ ఇంట గురుడు వల్ల గ్రహానుకూలత లేదు. ఆర్థిక సమస్యలకు పెరుగుతాయి. సంతానంతో ఎప్పుడూ విభేదాలే ఉంటాయి. దాంపత్య జీవితంలో అప్రశాంతత, ఆరోగ్య సమస్యలు వస్తాయి. భూమి క్రయవిక్రయ ప్రయత్నాలు వాయిదాలు పడతాయి. ఇతరులను నమ్మి మోసపోయే పరిస్థితి వస్తుంది. వివాహప్రయత్నాల అనుకూలత అంతంత మాత్రంగా ఉంటుంది. నూతన ప్రయత్నాలకు అనుకూలత తక్కువ. కోర్టు వ్యవహారాలు ప్రతికూలంగా ఉంటాయి. అవసరాలకు ఋణాలు అందుతాయి. విదేశీ ప్రయత్నాలు ప్రథమార్థంలోనే అనుకూలం, తదుపరి కష్టతరం.

ఉద్యోగులకు గురువు అనుకూలించక అధికారుల అనేకరకాల ఇబ్బందులు పెడతారు, అధికంగా శ్రమ చేయించుకుంటారు. ఆశించిన ప్రాంతానికి బదిలీలు జరగవు. జీతాలు పెద్దగా పెరగవు. శనిరాహువుల ప్రతికూలత వల్ల ఉన్నత పదవులు రావటం కష్టం. స్థిరాస్తి ప్రయత్నాలు వాయిదా పడతాయి. వ్యర్థ పనులు ఎక్కువై మీపనులకు ఇబ్బంది కలుగుతుంది. వ్యాపారస్థులకు అనేకరకాల కొత్త చిక్కులు వస్తాయి. శత్రుబాధలు, నరదృష్టి పెరుగును. భాగస్వామ్య వ్యాపారం చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలి. అధిక ఋణాలు చేస్తారు. భూసమస్యల వల్ల ఇబ్బందిపడతారు. లీజు సరైన సమయానికి దొరకక ఆటంకాలు, పని వాయిదాలు జరుగును. షేర్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ రంగంలో అనేక ఒడుదొడుగులు. రాజకీయనాయకులకు అధికారతో విభేదాలు ఉంటాయి. మీరు వారి పదవులు ఆసిస్తున్నరు అనే అపవాదాలు వస్తాయి. సరైన నమ్మకస్తులు, కార్యకర్తలు లేక అనుకున్న పనులు చేయలేక, నిరుత్సాహపడతారు. అన్ని దిగమింగుకుని మళ్ళీ నూతనంగా పనులు ప్రారంభిస్తారు. అన్నీ మీరే సొంతంగా చేసుకోవలసి వస్తుంది. ఆధ్యాత్మిక, ధార్మిక చింతన పెరుగుతుంది. విద్యార్థులకు గురు శనుల బలంలేదు. చదువుపై శ్రద్ధపెట్టలేరు. అనవసర విషయాల యందు ఆసక్తి. ఉన్నతవిద్యా ప్రయత్నాలు అనుకూలత తక్కువ. విదేశీ ప్రయత్నాలు అతికష్టంమీద సిద్ధించును. రైతులకు ప్రథమార్థంలో మంచి ఫలితాలు. ద్వితీయార్థంలో ఆశించినంత లాభం ఉండదు. భూసారం లేక రాబడి తగ్గుతుంది. సేంద్రియ యరువుల వాడకంతో మంచి ఫలితాలు పొందుతారు. పశుసంబంధ వ్యాపారంలో ఆదాయం మధ్యస్థంగా ఉంటుంది.

**స్త్రీలకు** కుటుంబ సమస్యలు, బాధ్యతలు పెరుగుతాయి. మీమాటకు అందరు పెడర్థాలు తీస్తారు. కావాలని గొడవలు పెట్టుకుంటారు. మనఃశాంతి ఉండదు. సరైనగౌరవం ఉండదు. ఉద్యోగవ్యాపారప్రయత్నాలు నామమాత్ర సిద్ధి. సంతాన ప్రయత్నాలు కొంత ఆలస్యం అవుతాయి. గర్భిణీలకు ఆరోగ్యం సమస్యలు వస్తాయి. నిత్యం సౌందర్యలహరి స్తోత్ర పఠనం అవసరం.
**విశాఖ నక్షత్రం:** అన్నివైపుల నుండీ సమస్యలు కట్టడి చేస్తాయి. వ్యర్థ ప్రయాణాలు, అధిక ఖర్చులు ఇబ్బంది పెడతాయి. తగు మార్గం తోచక ఇబ్బందిపడతారు. బుద్ధిబలంతో అన్నిటినీ పరిష్కరిస్తారు. ఉద్యోగవ్యాపారంలో తెలివిగా నడుచుకుని మంచి అభివృద్ధి, లాభాలు పొందుతారు. అధికారుల సందర్శనం చేస్తారు. మనోధైర్యం, దైవబలం పెరుగుతుంది.
**అనూరాధ నక్షత్రం:** ఆధ్యాత్మికచింతన పెరుగుతుంది. తీర్థయాత్రలవల్ల మేలుజరుగుతుంది. ఉద్యోగవ్యాపార నిమిత్త ప్రయాణాలు లాభిస్తాయి. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. మొదల్లోలాభంవచ్చినా ముందుచూపు లేకపోవటం వల్ల ఇబ్బందిపడతారు. తెలియని సమస్యవల్ల ఆవేదనకు గురవుతారు. కుటుంబ సహకారంతో వాటిని అధిగమిస్తారు.
**జ్యేష్ఠ నక్షత్రం:** ప్రయాణాలు లాభిస్తాయి. విదేశీప్రయత్నాలు కలిసొస్తాయి. ఇతరుల మాయలోపడి నష్టపోయే పరిస్థితి వస్తుంది. మానసికఒత్తిడి పెరుగుతుంది. అధికచింతనవల్ల ఆరోగ్యసమస్యలు మొదలవుతాయి. ప్రతి పనిలో కుటుంబ పెద్దల సలహాని తీసుకోండి. దైవ దర్శనంవల్ల మనఃశాంతి పొందుతారు. సేవాకార్యక్రమాలలో పాలుగొంటారు.
**శాంతి:** గురు, శని, రాహువుకు జపదానాదులు చేయించండి. రోజు గురుశని హోరలోధ్యానంవల్ల పరిష్కారాలు లభిస్తాయి. పండితులకు అన్నసంతర్పణ, దానాలు చేస్తేమేలు. 'శ్రీదత్తశ్శరణంమమ'అనిస్మరిస్తు గుడిలో ప్రదక్షిణలు చేయండి.

COPYRIGHTS: మార్తి. శివరామ యజ్ఞనారాయణ శర్మ సిద్ధాంతి
TELUGU RASI PHALALU 2023-2024 (YEARLY & MONTHLY) TELUGUCALENDARS.IN | Read Discliamer
telugucalendars.in